సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గుంటూరు పల్నాడు
గురువారం 26 ఫిబ్రవరి 2026 - పేజీలు 9



# విమర్శలు పాలవుతున్న జిఎంసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- పిజిఆర్ఎస్‌కు ప్రాధాన్యత ఇచ్చిన సీఎం చంద్రబాబు
- పిజిఆర్ఎస్‌లో కమిషనర్ విధులేమిటి...?
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మేయర్ పాత్ర ఎంత ఉందా..
- రాష్ట్ర చరిత్రలో పిజిఆర్‌యస్‌లో పాల్గొనేది గుంటూరు మేయర్ ఒక్కరే..
- స్థానిక ప్రజాప్రతినిధులపై వచ్చే ఫిర్యాదులను మేయర్ పక్కన పెడుతున్నారా..?
- ప్రజా ప్రతినిధులే పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులు అందించిన సందర్భాలెన్నో...



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పీజీ ఆర్ఎస్ కార్యక్రమం గుంటూరులో సత్ఫలితాలను ఇవ్వడం లేదనే విమర్శలు ఉన్నాయి. అధికారంలో ఉన్న కొందరు ప్రజాప్రతినిధులు వారి అనుయాయులు అక్రమాలకు పాల్పడుతుండడం అక్కడక్కడ వింటున్నాం. అటువంటి అక్రమాల నుండి రక్షణ కల్పించాలని బాధిత ప్రజలు అధికారులను కలవడం పరిపాటి. ఐఏఎస్లు ఐపీఎస్లు ఆపై ఉన్నత అధికారులు వచ్చిన సమస్యలను పరిశీలించి అవకాశం ఉన్న మేరకు చట్టబద్ధంగా పరిష్కారం చేయడం వారి విధి. అటువంటి విధులను గుంటూరు మేయర్ అడ్డుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.

మిగతా 03

## గిరిజన వాసులకు తాగునీటి పైపులైన్లకు అనుమతులు ఇవ్వండి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో జల్ జీవన్ మిషన్ వంటి పథకాల కింద మంజూరైన రహదారులు, పైపులైన్లు నిర్మించేందుకు అనుమతులు ఇవ్వాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. నరసరావుపేట స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అటవీ శాఖ

మిగతా 3లో

## సెక్యూరిటీ గార్డ్స్ పోస్టులకు

### ఎక్స్-సర్వీసుమెన్ నుండి దరఖాస్తులు ఆహ్వానం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** బాపట్ల ఓడరేవు లైట్ హౌస్ లో సెక్యూరిటీ గార్డ్స్ పోస్టులకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎక్స్ - సర్వీసుమెన్ నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్.గుణశీల తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బాపట్ల ఓడరేవు లైట్ హౌస్ లో 3 పోస్టులు ఉన్నాయని చెప్పారు. అర్హత, ఆసక్తి కలిగిన 50 సంవత్సరాల

మిగతా 3లో



## గవర్నర్‌కు కలెక్టర్ ఘన స్వాగతం

మిగతా 3లో

## శారీరక విభిన్న ప్రతిభావంతుల ఇంటర్వ్యూకు 158 మంది

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో శారీరక విభిన్న ప్రతిభావంతులకు (ఓహెచ్) మూడు చక్రముల స్కూటర్లుకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 158 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అధ్యక్షతన గుంటూరు పట్టణం బృందావన్ గార్డెన్స్ ఒకటవ లైన్ లో ఉన్న ఎన్.టి.ఆర్ స్టేడియంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జిల్లా ఎంపిక కమిటి ఇంటర్వ్యూలను

3లో



## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- 21 నెలలోనే 663మందికి రూ. 7.35 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ది
- శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పిస్తున్నారని, ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... పేదల కళ్ళల్లో

6లో



## వీధుల్లో వ్యర్థాలు కనిపించకూడదు

**- చెత్త తరలింపు వృక్షాలను పంపిణీ చేసిన ఎంపీపీ, ఎంపీడీవో**




**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలని, ముఖ్యంగా హరిత మిత్రలు చెత్త తరలింపు రిక్షాల సాయంతో వీధుల్లో వ్యర్థాలను కనిపించకుండా చేయాలని ఎంపీపీ కళ్లెం వీర భాస్కర్ రెడ్డి ఎంపీడీవో పి రత్నం లు అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు తొండపి -02, బొల్లవరం-01, నార్నెపాడు- 01, మొత్తం 04 రిక్షాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమము లో కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ మజీబ్, కార్యాలయ సిబ్బంది సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డి పి ఆర్ సి భవనాన్ని పరిశీలించిన కేంద్ర పంచాయతీరాజ్ అదనపు కార్యదర్శి



**గుంటూరు మేజర్ న్యూస్:** కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సుశీల్ కుమార్ లోహాని బుధవారం క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చారు ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ క్రిష్ణ తేజ, సుశీల్ కుమార్ లోహాని , గుంటూరు జిల్లా పరిషత్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న డిస్ట్రిక్ట్ పంచాయతీ రిసోర్స్ సెంటర్ భవనాన్ని పరిశీలించారు, అనంతరం ప్రాంగణంలో ఛైర్ పర్సన్ క్రిస్టినా తో కలిసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి బస్సు , పి ఆర్ ఎస్ ఈ శ్రీనివాసరావు , డిపిఓ నాగ సాయి కుమార్, పి డి డిడబ్ల్యూఎంఏ వి. శంకర్ డి పి ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## దళితవాడల్లో కళ్యాణ మండపాలు నిర్మిస్తే ఉపయోగకరం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి




**వినుకొండ మేజర్ న్యూస్:** టిట్కో ఇళ్ల వద్ద దేవాలయాల నిర్మాణ ప్రతిపాదన సంతోషకరం అసెంబ్లీలో ప్రస్తావించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన టిట్కో ఇళ్ల వద్ద దేవాలయాలు నిర్మించాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంతోషకరమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో జీరో అవర్స్ లో చీఫ్ విప్ జీవి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా దళితవాడల్లో, టిట్కో ఇళ్ల వద్ద దేవాలయాలను నిర్మించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం శుభపరిణామం అన్నారు. అలాగే దళితవాడల్లో దేవాలయాల నిర్మాణాలతో పాటు మినీ కళ్యాణ మండపాలు నిర్మిస్తే ఎంతగానో ఉపయోగపడతాయని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. శుభకార్యాలు జరుపుకునే సమయంలో వర్షాలు కురిస్తే ఆయా ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దేవాలయాలతో పాటు మినీ కళ్యాణ మండపాలు నిర్మించినట్లయితే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి మినీ కళ్యాణ మండపాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అభిప్రాయం వ్యక్తం చేస్తూ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# అక్షర ఆంధ్రా అభ్యర్థులు శత శాతం ఉత్తీర్ణతకు కృషి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అక్షర ఆంధ్రా అభ్యర్థులు శత శాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. అక్షర ఆంధ్రా కార్యక్రమంపై విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 90,426 మంది నమోదు అయ్యారని, 9,043 మంది వాలంటీర్లు బోధిస్తున్నారని వివరించారు. పలు కేంద్రాలను స్వయంగా సందర్శించామని చెప్పారు. ఎక్కువ శాతం పరీక్ష ఉత్తీర్ణులు కాగలరని, అయితే ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలనే ధ్యేయంతో చర్యలు చేపట్టామన్నారు. విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ ప్రీ ఫైనల్ పరీక్షలు ఈ నెల 28వ తేదీన, ఫైనల్ పరీక్షలు మార్చి 15వ తేదీన జరుగుతాయన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు తమకు అవకాశం ఉన్న సమయంలో వచ్చి పరీక్షలు రాయవచ్చని తెలిపారు. పరీక్షను రెండు గంటల పాటు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్ ఆంజనేయులు, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి కృష్ణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు లోచర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# మంగళగిరిలో శరవేగంగా పలు అభివృద్ధి పనులు

**- రూ. 35 లక్షల సీఎస్ఆర్ నిధులతో అంగన్వాడీ, పాఠశాల భవనాలు ఆధునీకరణ**

**- విద్యార్థులకు అందుబాటులోకి ఆధునిక సౌకర్యాలు**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గం రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. ఇప్పటికే వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో మౌలిక సౌకర్యాల కల్పనకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామంలో కోకా కోలా ఇండియా వారి సీఎస్ఆర్ నిధులు రూ. 35 లక్షలతో పలు అంగన్వాడీ, పాఠశాలలో వివిధ రకాల అవసరాలు, అభివృద్ధి చర్యలు చేపట్టారు. అంగన్వాడీ-52, అంగన్వాడీ-53, అంగన్వాడీ-54 లను ఆధునికరించారు. అంగన్వాడీ-62 కు స్మార్ట్ టీవీ అందజేశారు. అలాగే జిల్లా పరిషత్ హైస్కూలును ఆధునీకరించి ఒక మోనిటర్, రెండు స్పీకర్లు, ఒక డెస్క్‌టాప్, 6 సీసీ కెమెరాలు, 20 జతల




స్పోర్ట్స్ డ్రస్‌లు అందజేశారు. మంత్రి నారా లోకేష్ కృషితో మంగళగిరి ప్రజలు, స్థానిక విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మంగళగిరిలో చేతివృత్తిదారులకు వెల్డింగ్ మిషన్లు అందజేత

**- మంత్రి నారా లోకేష్ సహకారంతో ఆరుగురికి వెల్డింగ్ మిషన్లు అందజేసిన నాయకులు**

**- మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి మండలంలో ఆరుగురు చేతివృత్తిదారులకు టీడీపీ నాయకులు వెల్డింగ్ మిషన్లు అందజేశారు. నవులూరు గ్రామానికి చెందిన మహబూబ్ బాషా, నిడమర్రు గ్రామానికి చెందిన షేక్ బాజీ, మందేపూడి కమలాకర్ రావు, చినకాకానికి గ్రామానికి చెందిన గండికోట యేసుబాబు,నూతక్కి గ్రామానికి చెందిన షేక్ ముజీద్, షేక్ హూస్సేన్ లకు వెల్డింగ్ మిషన్లు అందజేశారు. కోరిన వెంటనే వెల్డింగ్ మిషన్లు అందజేసినందుకు లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి మంత్రి నారా లోకేష్ వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా సహాయ సహకారాలు చేస్తూ అండగా ఉంటున్నారని అన్నారు. ఎన్నడూ లేని విధంగా మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, నిడమర్రు గ్రామ పార్టీ




అద్యక్షులు కుర్రా బ్రహ్మం,నవులూరు అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, చినకాకాని అధ్యక్షులు గుమ్మ హరిబాబు,వి.ఎస్.ఎల్.ఎన్ ప్రసాద్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కొల్లి శివసీతారామిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లూరు వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాబి, గుంటూరు సుదీర్, గుర్రపుశాల శ్రీనివాసరావు, భూమిరెడ్డి రవీంద్రరెడ్డి, భీమవరపు శేషి రెడ్డి, కంఠం వెంకటరెడ్డి, పర్వతం ఆంజనేయులు, గాదె లక్ష్మారెడ్డి, బొమ్ము కృష్ణ కిషోర్ రెడ్డి, కట్టేపోగు శ్రీనివాసరావు, మరెడ్డి సుబ్బారెడ్డి, కగ్గా బిక్షరావు, కగ్గా శ్రీనివాసరావు, కొండమడుగుల శ్రీనివాస రెడ్డి, కొండ సోమయ్య, ఉయ్యూరు రవీంద్రారెడ్డి, తాడిశెట్టి సాంబశివరావు, ఆముదాల శ్రీనివాసరావు, తాడిబోయిన గోపి దాసు, చాగర్లమూడి నరేంద్ర, గండికోట శివశంకర్, గుర్రం నరసింహారావు, కుక్కమళ్ళ శ్రీనివాసరావు, సూరెడ్డి వెంకటేశ్వరావు, వడకారపు శివయ్య, కొల్లి వెంకటరామయ్య, తోట శ్రీను బాబు, షేక్ నజీర్, మర్రి యేసు బాబు, తెల్లమేకల నాగేశ్వరరావు, తోట సాంబ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పురోగతిపై అవగాహన కార్యక్రమం

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా విద్యార్థుల పురోగతిపై అవగాహన కార్యక్రమం జరిగింది. పట్టణంలోని కుమ్మరిపాలెంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం ఘనంగా స్టూడెంట్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒకటి, రెండవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని వారి యొక్క ప్రాజెక్టు మీద చక్కగా వివరణ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయలు గండికోట అనంత కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను బయటకు తీయుటకు ఉపయోగపడతాయి అన్నారు. పాఠశాల ఏజీఎం వి జానకిరామిరెడ్డి, ఆర్ ఐ హుస్సేన్య, ఈ శ్యామ్స్ కోఆర్డినేటర్ షేక్ గౌసయ్య, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరమ్మ, అధ్యాపక సిబ్బంది, అధ్యాపక ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాల ఏజీఎం మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో దాగిన భయాన్ని దూరం చేయవచ్చు అన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందన్నారు.



# విమర్శలు పాలవుతున్న జీఎంసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక




**మొదటి పేజీ తరువాయి**

ఈ అంశంపై ప్రతిపక్ష సభ్యులు గొంతెత్తి బహిరంగ విమర్శలు చేయలేకపోతున్నప్పటికీ ఈ విధానం మంచిది కాదని చెప్పకనే చెప్పుకుంటున్నారు. గుంటూరు నగరపాలక సంస్థ నిర్వహించే పిజిఆర్ఎస్ లో వచ్చే అన్ని సమస్యల పరిష్కారం కావడంలేదని కొన్ని సమస్యలను పక్కన పెడుతున్నారనే విమర్శలు గుంటూరులో ఉన్నాయి. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పి జి ఆర్ ఎస్) ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమంలో ఇది ఒకటి, గత ప్రభుత్వ పాలనలో ప్రజల ఆస్తులను వివిధ రూపాల్లో అన్యాక్రాంతం చేశారని నేటి ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుంది అందులో భాగంగా ప్రభుత్వాన్ని నడిపే తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలోనూ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అసమస్యలని ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. అలాగే ప్రభుత్వాలలో భాగస్వాములైన భారతీయ జనతా పార్టీ నేను సైతం అన్నట్టుగా జనతా వారధి అనే కార్యక్రమం పేరుతో ప్రజల సమస్యల పరిష్కారానికి తమ పార్టీ కూడా ఉందని ప్రజల్లోకి వెళ్తుంది.జనసేన జనవారది అనే కార్యక్రమం పేరుతో ప్రజల సమస్యల పరిష్కారానికి నేను సైతం జనంలోకి వెళ్లే ప్రయత్నం చేస్తోంది. కానీ ఆ పార్టీ నాయకుడైన కోన నాగార్జున చేసే కార్యక్రమం ప్రజల్లో బాగా వెళ్ళింది రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు అతనికి ఎడతెరిపి లేకుండా రావడంతో తన వ్యక్తిగత జీవితాన్ని కూడా పక్కనపెట్టి పార్టీ కోసం ప్రతిరోజూ ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకువచ్చే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా చాలా మంది మంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, వారి వారి నియోజకవర్గాల్లో ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఒక అడుగు ముందు వేయటం శుభపరిణామం.

### రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గుంటూరు మేయర్ రాజకీయం...

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఒక రాజకీయ నాయకుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారికంగా పాల్గొనడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అధికార పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వివరణ కోరగా ఎక్కడ కూడా రాజకీయ నాయకులు పాల్గొనకూడదు అనేది చెప్పడం జరిగింది అది పూర్తిగా ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి 175 నియోజకవర్గాల్లో ప్రజా దర్బార్ అనే కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం వారి వారి నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చినకాడి నుంచి ప్రజలు శుక్రవారం పూట ఆ నియోజకవర్గాల్లో ప్రజాదర్బార్ లో తమ సమస్యలను ప్రజా ప్రతినిధులకు తెలియజేయడం రివాజు. అలాంటిది మేయర్ శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని వదిలేసి ప్రభుత్వం నిర్వహించి పీజీఆర్ ఎస్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉన్న ప్రాధాన్యతను తగ్గించినట్లు ప్రతిపక్షం ఆరోపిస్తోంది.

### గుంటూరు మేయర్ భిన్నం...

ఇకపోతే గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నందు నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొనటం వివాదాలకు కారణం అవుతుంది. మున్సిపాలిటీలో ఎక్కువగా వచ్చే కంప్లైంట్ లో టౌన్ ప్లానింగ్ విభాగానిది అగ్ర తాంబూలం. అలాంటి విభాగాలలో వచ్చే ఫిర్యాదులను తానే స్వయంగా తీసుకుంటూ టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ మీద ఎక్కడలేని ప్రేమని వలకపోస్తూ, సమస్యలతో వచ్చే ప్రజలను ఇరకాటంలో పెడుతున్నారనే విమర్శలున్నాయి. కొన్నిచోట్ల అధికార పార్టీ నాయకులు అత్యుత్సాహం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నటువంటి విషయానలను అధికారుల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా జీఎంసీ పి జి ఆర్ ఎస్ వస్తే నేనే అన్ని అంటూ మేయర్ ఆ స్థానంలో కూర్చోవడం వల్ల ఫిర్యాదు చేయడానికి వచ్చిన అర్జీదారులు పూర్తి అసహనాన్ని వ్యక్తపరుస్తున్నారు. గతంలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నందు మేయర్లగా పనిచేసిన కావటి మనోహర్ నాయుడు, రాయపాటి మోహన్,సాయి కృష్ణ,కన్నానాగరాజు,యేసు రత్నం తమ చాంబర్లలో కూర్చొని ప్రజల సమస్యలను పరిష్కరించే వాళ్ళు. అంతేగాని ఇలాంటి వేదికల మీద కూర్చొని ప్రజా సమస్యలను పరిష్కరించిన సందర్భాలు లేవు.

### పిజిఆర్ఎస్‌కు ప్రాధాన్యత ఇచ్చిన సీఎం చంద్రబాబు..

ఉమ్మడి రాష్ట్రంలో 1998లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ అధికారుల జవాబు దారితనాన్ని పెంచుతూ ప్రజల ఆశలమేరకు స్వయంగా ప్రజలే వారి సమస్యలను ప్రభుత్వ అధికారులకు ప్రతి సోమవారం ఫిర్యాదుల రూపంలో అందజేయాలని యోచించారు. వాటిని సరైన సమయంలో పరిష్కారం చేయాల్సిన బాధ్యతలను కలెక్టర్లకు ఆదేశాలిస్తూ ఆ కార్యక్రమానికి గ్రీవెన్స్ గా నామకరణం చేశారు. ఆనాటి రాజకీయాల్లో ఈ కార్యక్రమం విప్లమాతమైన మార్పుకు దోహబడింది. ఇలా ప్రజలకి చేరువైన ఆనాటి, నేటి ముఖ్యమంత్రి అధికారులకు మాత్రం పని భారం ఎక్కువ అవ్వటం జవాబుదారీ పెరగింది. దింతో ప్రభుత్వ ఉద్యోగులు అధికార పార్టీకి దూరమవుతూ తర్వాత ఎన్నికల్లో చంద్రబాబు ఘోర ఓటమిని చదివి చూడవలసి వచ్చింది. కానీ ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కూడా గ్రీవెన్స్ మంచి కార్యక్రమం అవ్వడంతో ఆ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ పేర్లు మార్చారే తప్ప కార్యక్రమాన్ని రద్దు చేయలేదు. అలాంటి ఈ కార్యక్రమం రూపకల్పన చేసిన పార్టీయే క్రమంగా దాని లక్ష్యాన్ని నీరుగార్చేలా ఆ పార్టీ గుంటూరు మేయర్ నడుం బిగించినట్టు కనబడుతోంది. ఇప్పటి వరకు జీఎంసీ ఎన్నో డ్రైనేజీలు, సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు వేశారు. వాటిల్లో అగ్ర స్థానం మేయర్ వారి అన్యాయాలే టెండర్లు దక్కించుకున్నారు. గత కమిషనర్ పులి శ్రీనివాసులు అండదండలతో నాణ్యత లోపాలు ఉన్నా సరే ఆ పనులకు బిల్లులు చెల్లించరనే విమర్శలు ఉన్నాయి. ఎక్కడ కూడా ఆ పనుల మీద లేక తన అనుచరులు చేసే తప్పుల్ని పీజీఆర్ ఎస్ లో ఫిర్యాదు రూపంలో వస్తే అక్కడే తొక్కిపెట్టే ఉద్దేశం ఉన్నట్టుగా కనపడుతుంది.

### ప్రజా ప్రతినిధులే పీజీఆర్ఎస్ లో ఫిర్యాదులు అందించిన సందర్భాలెన్నో...

సుమారు పది సంవత్సరాల కిందట ఏలూరు జడ్పీ ఇన్చార్జి చైర్మన్ గా ఉన్న అందే సత్యనారాయణ కూడా అప్పటి కలెక్టర్ కి గ్రీవెన్స్ కి వచ్చి తమ అర్జీని ఇచ్చి పరిష్కారం చేయవలసిందిగా కోరిన సందర్భం ఉంది. ఇలాగే గుంటూరులో మేయర్లు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం కలెక్టర్ గ్రీవెన్స్ లో, జిఎంసి గ్రీవెన్స్ లో కార్పొరేటర్లు అర్జీలు ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలాంటిది గుంటూరు మేయర్ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల ఫిర్యాదుదారులకి ఇబ్బంది జరుగుతుందనేది బాధితుల ఆరోపణ. ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని అధికారులతోనే నిర్వహించాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు. నగరపాల సంస్థలో మేయర్ ప్రథమ పౌరుడే. దానిలో ఎటువంటి అనుమానమూ లేదు. ఆయనకు ఉండే ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఎవరు తీసివేసేది కాదు. తానే స్వయంగా తన చాంబర్లో గ్రీవ్వెన్స్ కార్యక్రమం నిర్వహించుకొని ప్రజలకు మరింత చేరువ అయ్యే అవకాశాన్ని వదిలేసి ప్రభుత్వ కార్యక్రమంలో తన భాగస్వామ్యం వల్ల ప్రభుత్వానికి పార్టీకి చెడ్డపేరు వస్తుందని విషయాన్ని గుర్తు ఎరిగి నడుచుకుంటే పార్టీకి వచ్చే ప్రతిష్ట పోయి మంచి పేరు తెచ్చుకోవడానికి అవకాశం లేకపోలేదు.

# గవర్నర్‌కు కలెక్టర్ ఘన స్వాగతం

**మొదటి పేజీ తరువాయి**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాకు బుధవారం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ చిన కొండ్రుపాడులో ఒక ప్రైవేట్ వైద్య కళాశాల గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొనుటకు విచ్చేశారు. వైద్య కళాశాల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.



# శారీరక విభిన్న ప్రతిభావంతుల ఇంటర్వ్యూకు 158 మంది

**మొదటి పేజీ తరువాయి**

నిర్వహించింది. కమిటీ సభ్యులు డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురలీధర్, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎన్.వెంకటరవణప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు



**తెనాలి మేజర్ న్యూస్ :** అంగలకుదురు గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. గుంటూరు డిహెచ్ఓ బి రవీందర్ బాబు రైతులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. కొత్తగా సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఎన్ఎంఇఓపి పథకం ద్వారా హెక్టారుకు రూ. 29 వేలు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. హెక్టారుకు 143 మొక్కలు నాటాల్సి ఉంటుందని, మొదటి నాలుగు సంవత్సరాలలో అంతర పంటల సాగుకు హెక్టారుకు రూ. 5250 రాయితీ లభిస్తుందని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న 3ఎఫ్ ఆయిల్ పామ్ కంపెనీ జోనల్ మేనేజర్ కె వరద రాజు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగులో పాటించాల్సిన మెళకువలు, ముఖ్యంగా మొక్కలకు ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. 3 ఎఫ్ సంస్థ ద్వారా ఉచితంగా మొక్కలు అందజేయడంతో పాటు, గెలలను కూడా సంస్థే నేరుగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. బోరు సదుపాయం ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో తెనాలి హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీ నిత్య, హెచ్ ఈవో మాన్వి, తెనాలి ఏఈవో లు మురళి, శ్రీనివాస్, విహెచ్ఎ శివ, అంగలకుదురు పరిసర ప్రాంతాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# గిరిజన వాసులకు తాగునీటి పైపులైన్లకు అనుమతులు ఇవ్వండి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**మొదటి పేజీ తరువాయి**



అనుమ తులపై కలెక్టర్ కృతిక శుక్లా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 6 మండలాలకు చెందిన 22 తండాల్లో నీటి పైపులైన్ నిర్మాణానికి అనుమ తులు ఇవ్వాలన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 65 కి.మీ పొడవుతో పైపు లైన్ నిర్మిస్తే 22 తండాలకు తాగునీటి కొరత ఉండ దన్నారు. అదే విధంగా పీఎం జన్ మన్ వంటి పథకాల ద్వారా గిరిజన ప్రాంతాల్లో మంజూరైన రహదారుల నిర్మాణాలు వేగవంతం చేయలన్నా రు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సింహ, జిల్లా అటవీ శాఖ అధికారిని కృష్ణప్రియ, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు ఈ.ఈ కే. ముత్తయ్య,గుంటూరు పంచాయతీ రాజ్ ఈ.ఈ ఎం సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డ్స్ పోస్టులకు ఎక్స్-సర్వీసుమెన్ నుండి దరఖాస్తులు ఆహ్వానం

**మొదటి పేజీ తరువాయి**

లోపు వయస్సు కలిగిన మాజీ సైనికులు తమ ధరఖాస్తులు, సంబంధిత పత్రాల జిరాక్స్ ప్రతులు రెండు సెట్లుతో జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయములో ఈ నెల 27వ తేదీ లోగా సంప్రదించాలని కోరారు. విశాఖపట్నంలో లైట్ హౌస్, లైట్ ఏపీ డైరెక్టరేట్, పోర్టులు, నౌకాశ్రయాలు, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆదీనంలో సంస్థ, ఆంధ్ర తీర ప్రాంతంలోని 10 లైట్ హౌస్ స్టేషన్లలో విధులు నిర్వహించుటకు ఆయుధ రహిత ఎక్స్-సర్వీసుమెన్ సెక్యూరిటీ గార్డ్స్ గా మాజీ సైనికులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించటకు చర్యలు చేపట్టారని తెలిపారు. మొత్తం 30 మందిని భర్తీ చేయుటకు అవకాశం ఉందని చెప్పారు.

# మహా పాపం.. మహా మోసం

**- కల్తీ నెయ్యితో శ్రీవారి ప్రసాదం అపవిత్రం**
**-కలియుగ ప్రత్యక్ష దైవం దైవాన్ని అవమానించిన వైకాపా**
**-గుంటూరు టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పడమట జగదీష్ కుమార్**

**పెదకాకాని మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించి కోట్లాదిమంది భక్తుల మనోభావాలతో పాటు హిందువుల ఆత్మగౌరవాన్ని కూడా దెబ్బతీసే విధంగా వైకాపా ప్రవర్తించిన తీరు చూస్తుంటే వైకాపా దాష్టికాలు పరాకాష్టకు చేరినట్లేనని గుంటూరు టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం కార్యదర్శి పడమట జగదీష్ కుమార్ పేర్కొన్నారు గత పాలకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని లంచానికి ఆశపడి కలియుగ ప్రత్యక్ష దైవం ప్రసాదాన్ని కల్తీ చేయడానికి పూనుకున్నారని తెలిపారు సిబిఐ ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ తన నివేదికలో 2019, 2024 మధ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని స్పష్టంగా పేర్కొందన్నారు నివేదిక ఉన్నప్పటికీ ఎలాంటి కల్తీ జరగలేదని వైసిపి ప్రచారం చేయడం సరైనది కాదన్నారు 2019 నుండి 2024 వరకు వైసీపీ ప్రభుత్వ హయాంలో 230 కోట్ల విలువచేసే 60 లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వాడారని నివేదికలో తేలిందన్నారు లడ్డు తయారీకి ఉపయోగించే నెయ్యిని గతంలో కర్ణాటక కు చెందిన నంది బ్రాండ్ సమాఖ్య వాళ్ళు సరఫరా చేసేవారని 2020లో జరిగిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సమావేశంలో పాలకవర్గం నెయ్యి సరఫరా నిబంధనలు మార్చి నెయ్యి సరఫరా చేసే డైరీలకు అనుభవం కూడా అవసరం లేదని నిబంధనలు వారికి అనుకూలంగా సవరించుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు అప్పట్లో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా ఉన్న వైవి సుబ్బారెడ్డి పిఏ చిన్న అప్పన్న అకౌంట్లో నాలుగు కోట్లు జమ అయ్యాయని సీట్ నివేదిక ఇచ్చిన మాట వాస్తవం కాదా అని పేర్కొన్నారు వైసిపికి తప్పులు చేయడం వాటిని కప్పిపుచ్చుకోవడం అలవాటుగా మారిపోయిందని జగన్ పాలనలో చేసిన పాపాలు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని హిందూ ధర్మంపై నాడు జరిగిన అపచారాన్ని ప్రతి హిందువు ఖండించాల్సిన అవసరం ఉందని



తెలిపారు కోటానుకోట్ల మంది భక్తులు కలిగివున్న ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదం అపవిత్రం చేయడంలో భారీ కుట్ర కోణం ఉందని లడ్డు ప్రసాదాన్ని అపవిత్ర చేయడం ఒక వ్యవస్థీకృత నేరంగ పరిగణించ బడుతుందని పాలకుల అండతో ల్యాబ్ ల కన్ను కప్పి టెండర్లు దక్కించుకొని కొన్ని సంస్థలు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అధికారులు నిపుణులు ఓ సిండికేట్ గా ఏర్పడి ఈ కుట్ర చేసినట్లు అర్థమవుతుందని తెలిపారు దేవదేవుడి పవిత్రతను అపహస్యం చేసే విధంగా స్వామివారి ప్రసాదం కల్తీ చేయబడిందని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి విశిష్టతను దెబ్బతీయాలని ఆలోచన నాటి ప్రభుత్వానికి ఉన్నట్లు స్పష్టం అవుతుందని మహా ప్రసాదం పై మహా అపరాధం చేసిన గత పాలకులు మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు దివ్య క్షేత్రంపై మహా పాపాలకు ఓడి కట్టడం హేయమైన చర్య అన్నారు అప్పుడు అధికారం ఉంది కదా అని తప్పు మీద తప్పు పాపాల మీద పాపాలు చేసిన గత పాలకులు నిజం బయటపడేసరికి ఆ పాపాల నుండి ప్రజల దృష్టిమరల్చుడానికి అసలు నెయ్యిలో కల్తీ లేదని చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని పడమట జగదీష్ కుమార్ కోరారు.

# ప్రభుత్వ సహాయాన్ని సులభతరం చేయడమే లక్ష్యం

**మొక్కజొన్న పంటను పరిశీలించిన పల్నాడు జెసి సంజన సింహ**






**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఈ- పంట నమోదుతో పకృతి విపత్తుల్లో పంట నష్ట పరిహారం,కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర, ఇతర ప్రభుత్వ పథకాలు పొందడాన్ని రైతుకు సులభతరం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ వి సంజనా సింహ అన్నారు. బుధవారం ముప్పాళ్ల మండలంలోని చాగంటి వారి పాలెం గ్రామంలో రైతు చక్కెర లక్ష్మీ రెడ్డి మొక్కజొన్న పొలాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు తో కలిసి పరిశీలించారు.ర బి సీజన్లో చేసిన ఈ పంటకు సంబంధించిన సూపర్వైజరి చెక్ రికార్డ్స్ ను పరిశీలించారు.దీనిలో భాగంగా వ్యవసాయ శాఖ వారు ఈ పంట నందు నమోదు చేసిన రైతు వివరములు.. అనగా రైతు ఆధార్ నెంబరు, రైతు ఫోన్ నెంబరు, సర్వే నెంబరు, పంట మొదలగు వివరములు సరిగా నమోదు చేయటం జరిగిందా అని సదరు రైతును అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ తాము సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ- పంట నందు నమోదు చేసుకోవాలని లేనియెడల ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధరను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తమ ఉత్పత్తులను అమ్ముకొనుటకు వీలు కాదని కాబట్టి రైతులందరూ తమ పంట వివరాలను ఈ పంటనందు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి రవిబాబు, తహసిల్దారు కే నగేష్, మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీధర్ రెడ్డి, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ శేషుబాబు, వీ ఏ ఏ షేక్స్ చాందిని, చాగంటి వారి పాలెం బి ఏ ఏ పావని,వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

# వెంగలయపాలెం గ్రామాన్ని సందర్శించిన

## పంచాయతీరాజ్ అడిషనల్ డైరెక్టర్

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:**అడిషనల్ డైరెక్టర్, పంచాయత్ రాజ్ మంత్రిత్వ శాఖ (కేంద్ర ప్రభుత్వం) సుశీల్ కుమార్ లోహాన్ని బుధవారం గుంటూరు మండలం వెంగలాయపాలెం గ్రామాన్ని సందర్శించారు. కమీషనర్ పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ది శాఖ మైలవరపు వి ఆర్ కృష్ణ తేజ, జిల్లా పరిషద్ ముఖ్య కార్య నిర్వహణాధికారి, జ్యోతి బసు, జిల్లా పంచాయత్ అధికారి బి. నాగ సాయి కుమార్‌లతో కలిసి పంచాయత్ రాజ్ మంత్రిత్వ శాఖ పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అందులో భాగముగా స్వచ్ఛ రథం పనితీరును పరిశీలించి గ్రామ ప్రజల తో మాట్లాడటం జరిగినది. తదనంతరం గ్రామ సచివాలయ లో స్వర్ణ పంచాయత్ ద్వారా ఇంటి పన్ను మరియు నీటి పన్నులను వసూలును పరిశీలించారు. తొలుత సుశీల్ కుమార్ లోహాన్నికి ఎంపీడీవో పూలగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండి శ్రీనివాస రావు, డెప్యూటీ ఎంపీడీఓ కే శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ నల్లపాటి లలితా కుమారి, పంచాయితీ సెక్రటరీ వలిచర్ల రవి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.



## వడ్డెర BC తెలుగుదేశం పార్టీ కార్యకర్త మీద వైసిపి మూకల హత్యాయత్నం

**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల మండలం తేలకుట్ల గ్రామం తెలుగుదేశం పార్టీ వడ్డెర బీసీనాయకుడు బత్తుల ఏడుకొండలు ని వైసీపీ మూకలు పులిపాడు నుంచి ధైద వెళ్లే రోడ్డు మీద బైకు ఆపి దుర్మార్గంగా పథకం ప్రకారం రెండు కాళ్లు విరిగిపోయేలాగా హత్యాయత్నం చంపడానికి ప్రయత్నం చేశారు బత్తుల ఏడుకొండలు పరిస్థితి విషమంగా ఉంది గురజాల ప్రభుత్వాసుపత్రి నుంచి గుంటూరు ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తున్నారు.



## తాడికొండ నియోజకవర్గంలో పోలీస్ సిబ్బంది కొరత పలు కేసుల్లో జాప్యం

తాడికొండ మేజర్ న్యూస్: తాడికొండ నియోజకవర్గంలోని నాలుగు మండలాల పోలీస్ స్టేషన్ ల నందు సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నదని శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు.బుధవారం నాడు శాసనసభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజధాని ప్రాంతానికి దగ్గరగా ఉన్న తాడికొండ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో పోలీస్ స్టేషన్ల నందు సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నదని, ఉన్న కొద్దిపాటి సిబ్బంది రాజధానిలో ప్రోటోకాల్ మరియు ఎస్కార్ట్ వంటి విధులకు సిబ్బంది హాజరవటంతో పలు ఇతర కేసుల్లో జాప్యం జరుగుతున్నదని,పోలీస్ సిబ్బంది తక్కువగా ఉండటం వల్ల పోలీస్ సిబ్బందికి ఎక్కువగా శ్రమతో కూడుకున్న విధులు నిర్వర్తించాల్సి వస్తుందని ఆయన శాసనసభకు తెలియజేశారు. పోలీస్ సిబ్బందిని పెంచాలని, స్పీకర్ గారి ద్వారా హోం మంత్రిని డిజిపిని ఆయన కోరారు. నాలుగు మండలాల్లో 70 శాతం వరకు పెంచే ఆవశ్యకత ఉన్నదని శాసనసభలో శ్రావణ్ కుమార్ తెలియజేశారు. సిబ్బందిని పెంచడం వల్ల కేసుల్లోని దర్యాప్తు వేగవంతంగా జరుగుతుందని ఆయన అన్నారు.

## విద్యార్థులు రాజకీయాలపై అవగాహన చేసుకోవాలి



**తాడికొండ మేజర్ న్యూస్:** నేటి విద్యార్థులు రాజకీయాలపై అవగాహన చేసుకుని పట్టు సాధించాలని తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు.బుధవారం నాడు తాడికొండ మండలం కంతేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు శాసనసభ కార్యక్రమాలను వీక్షించటానికి శాసనసభ కార్యాలయానికి విచ్చేసిన అనంతరం శాసనసభ్యులును కలిశారు,ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రతి ఒక్క విద్యార్థి ప్రస్తుత రాజకీయాలు శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, పంచాయతీ నుంచి అన్ని రాజకీయ పదవులు గురించి అవగాహన చేసుకోవాలని,దీని ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి తమ విలువైన ఓటును సేవ చేసే రాజకీయా నాయకులకు ఆలోచించి ఓటు వేస్తారని, లేక వారే రాజకీయాల్లోకి దిగి అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన టీ.టీ.డీ పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో చింకా నాగేశ్వరావు, రమాదేవి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులైన వెంకట నరసింహారావు, నాగమణి లను ఆశీర్వదించి, అక్షింతలు వేసి దీవించారు.టి.టి.డి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి, టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు పాశం రామకృష్ణ, మండల బీసీ నాయకులు య లగాల నరసింహారావు, టిడిపి సీనియర్ నాయకులు చందాల శివ, నాయకులు నల్లిబో యిన వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వారాహి అమ్మవారిని దర్శించుకున్న డిడివో శ్రీదేవి



**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలం కుంచవరశీ గ్రామంలోని శ్రీ వారాహి అమ్మవారి దేవాలయాన్ని జిల్లా అభివృద్ధి అధికారి కుసుమ శ్రీదేవి బుధవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీనివాస్ బాబు, నాగమల్లేశ్వరి, యోగ కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య తదితరులు జిల్లా అభివృద్ధి అధికారి కుసుమా శ్రీదేవికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కుసుమ శ్రీదేవి మాట్లాడుతూ కుంచవరం గ్రామంలో వేంచేసి ఉన్న వరాహి అమ్మవారి దేవాలయము లో పూజలు నిర్వహించేందుకు విచ్చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో రఘునాథ రావు, నరసయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధి అధికారి కుసుమ శ్రీదేవికి అమ్మవారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అంతర్జాతీయ చెస్ పోటీల్లో 'అరవింద' విద్యార్థి ప్రతిభ



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** నంద్యాలలో ఇటీవల నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిడే ఓపెన్ రాపిడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ 2026 లో స్థానిక అరవింద హైస్కూల్ (సిబి ఎస్ సి) విద్యార్థి ఇ. కౌశిక్ అద్భుత ప్రతిభ కనబరిచారు.

రామకృష్ణ డిగ్రీ ఢ పి.జి కళాశాల వేదికగా ఫిబ్రవరి 21 మరియు 22 తేదీల్లో జరిగిన ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో దేశ విదేశాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మొత్తం 9 రౌండ్ల పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో అండర్ - 11 కేటగిరీలో కౌశిక్ 4.5 పాయింట్లు సాధించి, అందరి మీద 178వ ర్యాంకును, అండర్ -11 లో 22వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మెరుగైన పాయింట్లు సాధించిన కౌశిక్‌ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థులు అభినందించారు. అరవింద స్కూల్స్ ప్రిన్సిపాల్ బి. ఇంద్రాణి మా విద్యార్థి కౌశిక్ అంతర్జాతీయ స్థాయిలో జరిగిన చెస్ పోటీల్లో తన మేధస్సును చాటి పాఠశాల పేరును నిలబెట్టడం గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో అతను మరిన్ని శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నాము అని పేర్కొన్నారు.

## ఇంటర్ పరీక్షలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ పరీక్షలను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం పరిశీలించారు. ఎన్.టి.ఆర్ స్టేడియం దగ్గరలో గల ఎస్.ఆర్ జూనియర్ కళాశాలలోను, అయ్యప్ప స్వామి ఆలయం దగ్గరలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో పరీక్షలు జరుగుతున్న తీరును గమనించారు. పరీక్ష కేంద్రాల్లో వసతులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి.సునీత పాల్గొని వివరాలు తెలిపారు.

## పాల విక్రయ కేంద్రాల తనిఖీ




**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు పట్టణంలో బుధవారం పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ పలు పాల విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఎవరు పాల విక్రయాలు చేయరాదని స్పష్టం చేశారు. పాల నమూనాలను సేకరించి ఆహార భద్రత అధికారులకు పరీక్షల నిమిత్తం పంపిస్తున్నట్లు తెలిపారు.

## విజయకీలాద్రిపై ఘనంగా పూర్ణాహుతి



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** శ్రీమన్నారాయణ పరమహంస పరివ్రాజకులు త్రిదండి చిన్నజీయర్ స్వామివారి స్వీయపర్యవేక్షణలో బుధవారం విజయకీలాద్రి దివ్యక్షేత్రముపై గురువారం వరకు శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారు, శ్రీభూనీళా సమేత వైకుంఠనాథ పెరుమాళ్, శ్రీలక్ష్మీ హయగ్రీవస్వామివారు శ్రీయోగాంజనేయ స్వామివార్ల ఆలయ ప్రతిష్ఠా మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుచున్నాయి.. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం లిశ్రీనారసింహ హవనం, పూర్ణాహుతి, తీర్థప్రసాదగోష్ఠితోలి కార్యక్రమం ఘనంగా జరిగినది. ఎంతోమంది భగవత్ బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని పెరుమాళ్ళ అనుగ్రహాన్ని , ఆచార్యులు మంగళాశాసనాలు అందుకున్నారు.

### మంగళగిరిలో జనసేన ఎదగకుండా ఉండేందుకు

# చాలా శక్తులు కృషి చేస్తున్నాయి

- వారికి మా పార్టీలోనే కొందరు నేతల మద్దతు ఉంది
- జనసేనలో సభ్యత్వం లేని వారికి నామినేటెడ్ పదవులు
- లోపాలను ఎత్తి చూపినందుకే నన్ను పదవి నుంచి తప్పించారు
- జనసేన పార్టీ నాయకులు కాపరౌతు సుందరయ్య.




**మంగళగిరి, మేజర్ న్యూస్:** జనసేన పార్టీని మంగళగిరి నియోజకవర్గంలో ఎదగనీయకుండా ఉండేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆ పార్టీ నాయకులు కాపరౌతు సుందరయ్య అన్నారు. అటువంటి వారికి జనసేన పార్టీలోని కొందరు మద్దతిస్తున్నారని ఆరోపించారు. బుధవారం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... జనసేన పార్టీలో సభ్యత్వం లేని వారికి మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ బోర్డ్, వ్యవసాయ మార్కెట్ కమిటీలలో నామినేటెడ్ పదవులు వరించాయని విమర్శించారు. 2014 నుంచి జనసేన పార్టీలో పనిచేస్తున్న వారికి పదవులు దక్కలేదని, 2024లో ఎన్నికల తర్వాత వైసిపి నుండి పార్టీలోకి వచ్చిన వారికి, సభ్యత్వం లేని వారికి పదవులు రావటం దుర్మార్గమన్నారు. దీనికి కేవలం నాయకత్వం పైనే తమకు అనుమానం కలుగుతుందని పేర్కొన్నారు. రోజు వారి పార్టీ కార్యక్రమాల్లో ఇంచార్జ్ తప్ప మిగిలిన నాయకులు వేదికపై కనిపించరని తెలిపారు. సమాచారం లేకనే నాయకులు పార్టీ కార్యక్రమాలకు దూరమవుతున్నారని అన్నారు. కొందరి నాయకుల వలన మంగళగిరిలో జనసేన పార్టీ ఎదుగు, బొద్దుగూ లేకుండా పోయిందని తెలిపారు.

### లోపాలను ఎత్తి చూపినందుకు పదవి నుంచి తప్పించారు

జనసేన పార్టీలో ఉన్న లోపాలను ఎత్తి చూపినందుకు తనను ఎర్రబాలెం గ్రామ అధ్యక్ష పదవి నుంచి తప్పించారని సుందరయ్య తెలిపారు. గత ఎన్నికల్లో ఎర్రబాలెం గ్రామంలో 5 వేల రికార్డు మెజార్టీ వచ్చిందంటే తామ కృషికి నిదర్శనమని అన్నారు. స్థానిక నాయకులను చూసి కాదని కేవలం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం పని చేస్తున్నామని తెలిపారు.

### కాపులకు పదవుల్లేవు

మంగళగిరి జనసేన పార్టీలో కాపు సామాజిక వర్గం వారు పార్టీ అభివృద్ధికి వెన్నెముకగా ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ కాపు సామాజిక వర్గ నేతలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం దక్కలేదని తెలిపారు. ఇదే విషయాన్ని తామంతా త్వరలో అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలనుకుంటున్నట్లు చెప్పారు.

### లోకేష్ లక్ష మెజార్టీతో గెలుస్తారని ముందే చెప్పా

నారా లోకేష్ కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న సమయంలో 2024 జనవరిలో ఓ మీడియా ఛానల్ ఇంటర్వ్యూలో తాను మాట్లాడానని సుందరయ్య తెలిపారు. నారా లోకేష్ మంగళగిరి శాసనసభ్యునిగా లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తారని చెప్పిన ఏకైక వ్యక్తిని తానేనని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ బాధ్యతలు చేపట్టి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో కలిసి అనేక ప్రయోజనాత్మక కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఆటవిడుపు కోసం కొలంబో వెళ్లి భారత్ పాకిస్తాన్ మ్యాచ్ ను వీక్షిస్తే దీనిని సైతం వైసీపీ నేతలు రాజకీయం చేసి అవాకులు, చవాకులు పేలుతున్నారని అన్నారు. టిడిపి జనసేన నేతలపై తప్పుడు ప్రచారం చేయటం వల్ల 151 సీట్లు నుంచి 11 సీట్లకు వైసీపీ పరిమితమైందని అన్నారు. అయినప్పటికీ వారి వైఖరిలో మార్పు రాలేదని తెలిపారు.

### వారి పేర్లు త్వరలో వెల్లడిస్తా

జనసేన పార్టీ మంగళగిరిలో ఎదగకుండా ఉండేందుకు కారణమైన నాయకుల పేర్లు త్వరలో వెల్లడిస్తానని సుందరయ్య స్పష్టం చేశారు. కేవలం ఇంచార్జ్ కు తొత్తులుగా వ్యవహరించే వారికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే పరిస్థితి ఉందని తెలిపారు. మిగిలిన వారికి కనీసం పార్టీ కార్యక్రమాల సమాచారం కూడా ఉండదని పేర్కొన్నారు. 2014 నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వీర మహిళలకు కనీసం పదవులు లభించకపోవడం బాధాకరమన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు- సీఐ సాంబశివరావు

**తెనాలి, మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని త్రీటౌన్ సీఐ సాంబశివరావు హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుపడితే కోర్టు హాజరు పరచడం జరుగుతుందని కోర్టులో జరిమానా లేదా జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో బుధవారం త్రీ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సీఐ సాంబశివరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలు ద్విచక్ర వాహన దారులను ఆటో డ్రైవర్లులను అదుపులో తీసుకునీ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ సాంబశివరావు మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేవలం రాత్రి సమయాల్లో మాత్రమే నిర్వహిస్తారని అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు మాత్రమే పోలీసుల తనిఖీ చేస్తారన్న భ్రమలో ఆటో డ్రైవర్లు ఉన్నారని అది వాస్తవం కాదని అన్నారు. బుధవారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో ముగ్గురు ఆటో డ్రైవర్లు పట్టపగలు మద్యం సేవించి పట్టుబడ్డరని తెలిపారు. ఏ ప్రాంతంలోనైనా ఎప్పుడైనా ఆకస్మికంగా



డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు నష్టపోవడంతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా కోల్పోవడానికి కారణమవుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు మద్యం సేవించి వాహనాల నడపడమే ప్రధాన కారణంగా కనబడుతుందని డ్రైవర్తోపాటు వాహనంలో ఉన్నవారు కూడా ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తుందని అన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కోర్టు వేసే శిక్షలు అనుభవించక తప్పదని హెచ్చరించారు.

## కాకాని లో కార్డెన్ సెర్చ్ 15 బైకులు స్వాధీనం

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం కాకాని గ్రామంలో పోలీసులు భారీ స్థాయిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు ట్రైనీ డీఎస్పీ జయకృష్ణ ఆధ్వర్యంలో రూరల్ సీఐ సుబ్బారావు, ఎస్ఐ కిషోర్ పర్యవేక్షణలో ఉదయం వేళ నుంచి పోలీసులు గ్రామాన్ని చుట్టుముట్టి ప్రతి వీధి, ఇల్లు, ఖాళీ ప్రదేశాలు, పార్కింగ్ ప్రాంతాలు పరిశీలించారు. సరైన పత్రాలు లేకుండా ఉన్న వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గ్రామంలో అనుమానా స్పద కదలికలు పెరిగిన నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో రిజిస్ట్రేషన్ పత్రాలు లేని 15 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే అనుమానాస్పదంగా తిరుగుతున్న కొంతమందిని స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. గ్రామంలో బయట వ్యక్తుల రాకపోకలపై కూడా పోలీసులు వివరాలు సేకరించారు. గ్రామ ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ఫెర్టిలైజర్స్ డీలర్ల సమావేశం. ఏ డి ఏ శ్రీకృష్ణదేవరాయలు

**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో ఎరువుల డీలర్ల కోసం ఎరువుల నియంత్రణ ఉత్తర్వు ఎఫ్ సి ఓ సంబంధిత చట్టాలపై అవగాహన సదస్సు ను బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల సహాయ వ్యవసాయ సహాయకులు బత్తుల శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ ఎరువుల డీలర్ల అవగాహన సదస్సు (ముఖ్య అంశాలు) ఈ సదస్సు యొక్క ప్రధాన ఉద్దేశ్యం డీలర్లు చట్టపరమైన చిక్కుల్లో పడకుండా, రైతులకు నాణ్యమైన ఎరువులను అందించేలా చూడటం చేయాలని ఆయన అన్నారు. లైసెన్సింగ్, రిజిస్ట్రేషన్ అధికార పత్రం: ప్రతి డీలర్ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డీలర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. ప్రదర్శన: లైసెన్స్‌ను షాపులో స్పష్టంగా కనిపించే చోట ఉంచాలి. గడువు: లైసెన్స్ గడువు ముగియక ముందే దానిని పునరుద్ధరించుకోవాలి, స్టాక్ మరియు ధరల నిర్వహణ ధరల పట్టిక: ప్రతిరోజూ షాపు ముందు ఎరువుల నిల్వ, ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికను బోర్డుపై ప్రదర్శించాలి అని ఆయన అన్నారు. అధిక ధరలు: ఎం.ఆర్.పి కంటే ఎక్కువ ధరకు అమ్మడం నేరం. ఇలా చేస్తే లైసెన్స్ రద్దు చేయబడుతుంది. రసీదులు: ప్రతి విక్రయానికి రైతుకు తప్పనిసరిగా నగదు రసీదు ఇవ్వాలి, నాణ్యత నియంత్రణ నమూనాల సేకరణ: వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పుడైనా షాపులోని ఎరువుల నమూనాలను సేకరించి పరీక్షకు పంపవచ్చు. కల్తీ ఎరువులు: నాణ్యత లేని లేదా కల్తీ ఎరువులు అమ్మడం 'ఎరువుల నియంత్రణ చట్టం 1985' ప్రకారం శిక్షార్హమైన నేరం అవుతుందని ఆయన అన్నారు.



ప్యాకింగ్ : ఎరువుల బస్తాలు చిరిగిపోయి ఉండకూడదు. కంపెనీ సీల్ వేసిన బస్తాలను మాత్రమే విక్రయించాలి అని ఆయన అన్నారు. మండల వ్యవసాయ అధికారిని కే రామమ్మ మాట్లాడుతూ డీలర్ల బాధ్యతలు - మరికొన్ని సూచనలు రైతులకు అవసరం లేని మందులను లేదా ఇతర ఉత్పత్తులను ఎరువులతో కలిపి బలవంతంగా అమ్మకూడదు, గోడౌన్ చిరునామా తప్పనిసరిగా లైసెన్స్‌లో నమోదు చేయబడి ఉండాలి. అనుమతి లేని చోట నిల్వ ఉంచకూడదు అని ఆమె అన్నారు. లైసెన్స్ తాత్కాలికంగా నిలిపివేయడం లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేయడం భారీ జరిమానా లేదా జైలు శిక్ష అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాచవరం మండలంలో ఉన్న ఎరువుల డీలర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్ దినోత్సవం



**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి రైల్వే స్టేషన్ లో బుధవారం ఆల్ ఇండియా స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్ దినోత్సవం బుధవారం నిర్వహించారు. స్టేషన్ మాస్టర్లు, రైల్వే సిబ్బంది పాల్గొని అసోసియేషన్ చరిత్ర, సేవలను స్మరించుకున్నారు. స్టేషన్ మాస్టర్ల బాధ్యతలు, రైల్వే భద్రతలో వారి పాత్రపై చర్చించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యాలు, రైళ్ల సమయపాలన, సిగ్నలింగ్ వ్యవస్థ పర్యవేక్షణ వంటి కీలక అంశాలలో స్టేషన్ మాస్టర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. భారతీయ రైల్వే వ్యవస్థ సజావుగా నడవడంలో స్టేషన్ మాస్టర్ల కృషి ప్రశంసనీయమని అన్నారు. ప్రయాణికుల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్న సిబ్బందిని అభినందించారు. రైల్వే వ్యవస్థలో స్టేషన్ మాస్టర్ల పాత్రకు గౌరవ సూచకంగా ప్రతి ఏటా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. పని బారం అధికంగా వున్న చోట అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ ని ఏర్పాటు చేయాలని, పని బారం తగ్గించాలని కోరారు. అసోసియేషన్ వల్ల 12 గంటల డ్యూటీని ఎనిమిది గంటలకు, యూనిఫాం విషయంలో మార్పులు వంటి విజయాలు విజయాన్ని సాధించామని తెలిపారు. కార్యక్రమంలో రైల్వే శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజాధిరాజా వాహనంపై నరసింహుడు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన బుధవారం రాత్రి స్వామివారు రాజాధిరాజా వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్టింప చేసి రంగు రంగు పూలమాలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు ఆ విద్యుత్ కాంతుల మధ్య పెండ్లి కుమారుడైన నరసింహుడు దేదీప్యమనంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం ప్రధాన అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. ఉత్సవ విశిష్టతను శ్రీనివాస దీక్షితులు వివరించారు. 14 లోకములకు అధిపతి లోకనాథుడని ఆయన సార్వభౌమత్వాన్ని అంగీకరించి శిరస్సు వంచి వినమ్రత దాసోహం సమర్పించిన వారి అందరిని కరుణించేటటువంటి భక్త సంరక్షకుడు స్వామి అన్నారు. దీనజన బంధువు భక్తజన సంరక్షణ కంకణ బద్ధుడై రాజాధిరాజ వాహనారూడుడై దర్శనం ఇస్తారన్నారు. ఉత్సవాన్ని దర్శించిన వారందరూ సుఖసంతోషాలతో వెలుగొందుతారన్నారు. గ్రామోత్సవం దేవస్థానం వద్ద నుంచి ప్రారంభమై మెయిన్ బజార్, సాదు సోడా సెంటర్, పూల మార్కెట్ సెంటర్ మీదుగా మిద్దె సెంటర్ వరకు సాగింది. విచిత్ర వేషధారణలు, బాణాసంచా పేలుళ్లు, మేళతాళాలు, కనక తప్పట్లు మధ్య ఉత్సవం నిర్వహించారు. ఆయా సెంటర్లలో భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామివార్లను దర్శించుకుని, టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఉత్సవానికి పెదపాలెంకు చెందిన పెమ్మసాని శైలేంద్ర కైంకర్యపరులుగా వ్యవహరించారు. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి కోగంటి సునీల్ కుమార్, ధర్మకర్తల మండలి పర్యవేక్షించారు.



## కంపోస్ట్ యార్డ్ పరిశీలించిన మున్సిపల్ ఆర్డీ హరికృష్ణ



**తెనాలి మేజర్ న్యూస్ :** మున్సిపల్ శాఖ ప్రాంతీయ సంచాలకులు సూర్యదేవర హరికృష్ణ పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులో ఉన్న కంపోస్ట్ యార్డును బుధవారం పరిశీలించారు. ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబుతో కలిసి సందర్శించారు కంపోస్ట్ యార్డు లో జరుగుతున్న వర్మీ కంపోస్ట్, బయో కంపోస్ట్, కోకోనట్ ఫైబర్ మిషన్ పని తీరు, కుక్కల షెడ్డు నిర్వహణ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కంపోస్ట్ యార్డ్ లో ఉన్న బయో ప్లాంట్ ను వాడుక లోకి తీసుకురావాలని సూచించారు. కంపోస్ట్ యార్డులో చెత్త నిలువలు పేరుకుపోకుండా ఎప్పుడుకప్పుడు తరలించాలని, తడి చెత్త ద్వారా చేస్తున్న ఎరువు తయారీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరివేక్షించాలని ఆయన ఆరోగ్య శాఖ అధికారి ఏసుబాబుకు సూచించారు.

## ఇంగ్లీష్ నేర్చుకోండి.. మాతృభాషను మరువకండి

- సుగాలి హై స్కూల్ విద్యార్థులతో మంత్రి లోకేష్
- అసెంబ్లీ సమావేశాల సందర్శనకు వెళ్లిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఇంగ్లీషు చదువుతూనే.. మాతృ భాష తెలుగును మర్చిపోవద్దని విద్యార్థులకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హితబోధ చేశారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల సందర్శనకు సుగాలి జెడ్పీ హైస్కూలు విద్యార్థులతో అసెంబ్లీ నియోజకవర్గం లాబీలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ కార్యకలాపాలు చూడటం ఎలా ఉందని మంత్రి అడగ్గా, చాలా విషయాలు తెలిశాయని విద్యార్థులు జవాబిచ్చారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడిభోజనం ఎలా వుందని ఆరా తీశారని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి

ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. బాధితులకు అండగా సీఎం సహాయనిది నిలిచిందాన్నారు. 21మంది లబ్ధిదారులకు 13గురికి ఎల్ ఓ సి లబ్ధిదారులుకు మంజూరైన 30లక్షల 43 వేల 736రూపాయల విలువ గల చెక్కులను అందించారు. ఈ 21 నెలలోనే నియోజకవర్గంలో 663మంది కి రూ. 7. 35 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ది అందించామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం సహాయ నిధి నిర్వీర్యం అయిపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, పట్టణ, మండల పార్టీల అధ్యక్షులు, కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

## కాలువలో దిగిన యువకుడు గల్లంతు



**గుంటూరు జిల్లా క్రైం మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండల పరిధి వెంగలాయపాలెం గ్రామం సమీపంలోని వంకాయలపాడు కాలువలో ఈతకు వెళ్లిన దయాకర్ అనే యువకుడు గల్లంతయ్యాడు. పెదకాకాని గ్రామానికి చెందిన ఇతను బుధవారం మధ్యాహ్నం మిత్రులతో కలిసి ఈత కోసం ఆ ప్రాంతానికి వెళ్ళాడు. కాలువలో ఈత కొడుతూ నీటి ప్రవాహం ఉధృతికి కొట్టుకుపోయాడు. మిత్రులు కాపాడటానికి చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. కుటుంబ సభ్యులు, నల్లపాడు పోలీసులు అతన్ని వెతికే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు.

## 28న జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు స్పెషల్ గ్రీవెన్స్

**గుంటూరు మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ , డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ వారి ఆదేశముల మేరకు, గుంటూరు జిల్లాలో ప్రతి నెల 4 వ శనివారం కలెక్టర్ కార్యాలయములోని శశీకరన్ సమావేశ మందిరంలో ఉదయం 10.00 గంటల నుండి విభిన్న ప్రతిభావంతుల స్పెషల్ గ్రివెన్స్ నిర్వహాశీచబడుతుంది. ఈ నెల28 న జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేకశీగా ఏర్పాటు చేసిన స్పెషల్ గ్రివెన్స కు హాజరై వారి సమస్యల్ని పరిష్కరించుకోవాలని విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సహాయ సంచాలకులు ఎన్ వెంకటరవణప్ప తెలియజేశారు.

## వైభవంగా శ్రీనివాస కళ్యాణం



**మంగళగిరి,మేజర్ న్యూస్:** మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈనెల 24 నుండి 26 వరకు దేవస్థానం 11వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం శ్రీనివాస కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, మంగళ ధ్వని, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచన, అగ్ని ప్రతిష్ట, మూర్తి హోమం, మూల మంత్ర హోమం, సహస్రనామ తులసి అర్చన, నీరాజనం మంత్రపుష్పం, శ్రీనివాస కళ్యాణ మహోత్సవం పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి కల్యాణాన్ని భక్తి శ్రద్ధలతో తిలకించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ రాఘవయ్య, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సుంకర సత్యనారాయణ, సహాయ కార్యదర్శి యేళ్ళ శివరామయ్య, కమిటీ సభ్యులు కటకం వెంకటేశ్వరరావు, చల్లపల్లి సాంబశివరావు, కోట నరసింహారావు, జవ్వాది శ్రీనివాసరావు, కొప్పరాజు వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థినులకు ఆరోగ్య సమస్యలపైన కెఎల్ యు విద్యార్థినుల అవగాహనా కార్యక్రమం

**తాడేపల్లి మేజర్ న్యూస్:** తాడేపల్లి నుండి విజయవాడ వెళ్తున్న యూనివర్సిటీ సిబ్బంది విజయవాడలోని బిషప్ అజరయ్య ఉన్నత పాఠశాల మహిళల భద్రత, రుతు క్రమం సమస్యల పైన అవగాహన కార్యక్రమాన్ని కెఎల్ యులోని ఎంసిఏ విభాంగ వారు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళల భద్రతకు సంబంధించిన చట్టపరమైన హక్కులు, అత్యవసర సహాయ నంబర్లు, సైబర్ నేరాల నుండి రక్షణ చర్యలు మరియు స్వీయ రక్షణ పద్ధతుల గురించి విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచారాన్ని రహస్యంగా ఉంచుకోవడం వంటి ముఖ్యమైన విషయాలను తెలియజేశారు. అలాగే రుతు క్రమం ఆరోగ్య సమస్యల పై ఉన్న అపోహలను తొలగిస్తూ, పీరియడ్స్ సహజమైన శరీర ప్రక్రియ అని అవగాహన కల్పించారు. శుభ్రత, సానిటరీ ప్యాడ్స్ వినియోగం, సరైన ఆరోగ్య అలవాట్లు, ఈ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రుతు క్రమం ఎడ్యుకేషన్ ద్వారా బాలికలలో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులు ధైర్యంగా తమ సమస్యలను పంచుకోవాలని, అవసరమైతే సహాయం కోరాలని ప్రోత్సహించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందించి, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.




## ప్రకృతి సేద్యంపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలి

### - పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె .అమల కుమారి



**మాచవరం, మేజర్ న్యూస్ :** రైతులు రసాయనాల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించేందుకు సిబ్బంది కృషి చేయాలని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. అమల కుమారి పిలుపునిచ్చారు. మండలంలోని గ్రామంలో బుధవారం కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక పథకం (ఎన్ఎమ్ఎన్ఎఫ్) కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని సూచించారు. బుధవారం మొర్జంపాడు రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. 2025--26 సంవత్సరానికి జిల్లాలో 1,04,586 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలనే లక్ష్యాన్ని నిర్ణయించామని తెలిపారు. ఆవు మూత్రం, పేడతో తయారు చేసే కషాయాలు వినియోగించడం వల్ల భూమి సారవంతంగా మారి, పంటల దిగుబడులు పెరుగుతాయని, ఖర్చులు తగ్గి రైతుల ఆదాయం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తి, మొక్కజొన్నతో పాటు ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు ప్రధాన పంటతో పాటు అంతర పంటలు వేయాలని, పంట రక్షణ కోసం చుట్టూ జొన్న, సజ్జలు నాటాలని సూచించారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా సేంద్రియ విధానాలను అనుసరించాలని తెలిపారు.ప్రతి గ్రామంలో బి ఆర్ సిల ఏర్పాటు ప్రతి గ్రామ సంఘం పరిధిలో బీఆర్‌సీలను ఏర్పాటు చేసి ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలని ఆదేశించారు. సిబ్బంది తమ స్వంత పొలాల్లోనే ఏటీఎం, ఏ-గ్రేడ్ మోడళ్లను అమలు చేసి రైతులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఐసీఆర్‌పీ కింద కాంపాక్ట్ బ్లాకుల్లోనూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలన్నారు. ప్రతి సోమవారం మండల ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లు ఏర్పాటు చేసి రైతులు నేరుగా అమ్మకాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు ఇంటి పరిసరాల్లో పెరటి తోటలు, సూర్య మండల మోడల్ కూరగాయలు సాగు చేసి కుటుంబాలకు రసాయన రహిత ఆహారం అందించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీపీఎం ప్రేమ్‌రాజ్, జిల్లా ఎన్ఎఫ్ఏలు నందకుమార్, అప్పలరాజు, మేరీ, సౌజన్య, ఎంఎంటీఎల్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యరపతినేనిచే మండలం అభివృద్ధి - ఎంపీపీ అంజమ్మ



**మాచవరం, మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చే మాచవరం మండలం అభివృద్ధి చెందుతుందని మాచవరం ఎంపీపీ కొక్కెర అంజమ్మ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అంజమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మాచవరం ఎంపీపీగా ఒక బీసీ మహిళకు కేటాయించటం ఎంతో హర్షించదగ్గ విషయమని ఆమె అన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ బత్తుల శ్రీకృష్ణదేవరాయాలు మాట్లాడుతూ అన్నదాతలకు సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏపీ ఏఐఎం ఎస్ 2.0 యాప్ల డౌన్లోడ్ చేసుకోవాలని రైతులకు అధికారులకు తెలియజేశారు. మండలంలో త్వరలో కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొక్కజొన్న, ఆసరా పంటలు కూడా కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు .పంచాయతీ రాజ్ ఏఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ కోటి 20 లక్షల రూపాయలతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అంచనాలు తయారు చేశామన్నారు. జడ్పీ నిధులు 25 లక్షలు కు ప్రతిపాదన రావలసి ఉన్నాయన్నారు. మండల వ్యవసాయ అధికారి రామమ్మ మాట్లాడుతూ రైతులకు ఈ క్రాప్ ద్వారా పేర్లు నమోదు చేసుకుంటేనే తమ పండించిన పంటకు ఆయా కేంద్రాల్లో అమ్ముకునే హక్కు ఉంటుందన్నారు రైతులు పూర్తిస్థాయిలో వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని వ్యవసాయ రంగంలో ప్రస్తుతం అధిక లాభాలు గడిస్తున్నారు. ఎంపీడీవో విష్ణు చిరంజీవి మాట్లాడుతూ గ్రామాల్లో కోతులు కుక్కల బెడద ఎక్కువగా ఉందని వీటి దాడితో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు ఆయా గ్రామాల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులు రానున్న వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు లేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు సమ్మతిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జె శివ యాదవ్, ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి, ఏపీఓ కోటిరెడ్డి, వివిధ శాఖ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మహమ్మద్ జానీ,పలు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల పెంపునకై అంగన్వాడీల పోరుబాట

### - 3 వ రోజుకు అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడం కోసం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల వేతనాలు పెంచుతామని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన హామీ ఇచ్చి నేటికీ ఆ హామీని అమలు చేయకపోవడం అన్యాయమని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ అన్నారు. సమ్మె కాలపు ఒప్పందాలు అమలు కోసం 5 రోజుల రీలే నిరాహారదీక్షలలో భాగంగా నరసరావు పేట పట్టణం గాంధీ పార్క్ వద్ద ధర్నా చౌక్ లో అంగన్వాడీలు చేపట్టిన రీలే నిరాహార దీక్షలు బుధవారం 3 వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం దీక్షలలో కూర్చున్న పిడుగురాళ్ల ప్రాజెక్ట్ అంగన్వాడీ లకు పూల మాలలు వేసి దీక్షలు ప్రారంభింపజేసిన అనంతరం ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగక అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వేతనాలు పెరగక, మరోవైపు యాప్ల లతో పని భారంతో శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతు న్నారన్నారు. పల్నాడు భవన-ఇతర నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.సిలార్ మసూద్ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని, వేతనాల పెంపుపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కాగా సాయంత్రం సిఐటియు నాయకులు కెపి మెటిల్డాదేవి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమిం పజేశారు. కార్యక్రమంలో యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి శాంత కుమారి అంగన్వా డీలు హాజర,కవిత, లలిత, మాధవి,ఖుదా జోషిణి, శివ రంజని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని లైన్‌మెన్ మృతి అక్కడికక్కడే ప్రాణాలు వీడిన రాజారత్నం



**నకరికల్లు మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి నియోజకవర్గం నకరికల్లు మండలంలో విషాదం చోటుచేసుకుంది. బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గుండ్లపల్లి విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌గా పని చేస్తున్న జూపల్లి రాజారత్నం (40) అక్కడి కక్కడే మృతి చెందారు. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నకరికల్లు కు చెందిన రాజారత్నం గుండ్లపల్లి గ్రామంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బుధ వారం ఆయన నరసరావుపేట నుండి తిరిగి నకరికల్లు వస్తుండగా, పిడుగురాళ్ల నుండి నరసరావుపేట వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆయన ప్రయాణిస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండ టంతో రాజారత్నం ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.



# రాజీవ్ గృహకల్ప ఇళ్లకు మరమ్మతులు చేపట్టాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు డిమాండ్
- గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని రాజీవ్ గృహకల్ప గృహ సముదాయాలు శిథిలావస్థకు చేరుకున్నా యని, వాటికి తక్షణమే మరమ్మతులు చేపట్టి అక్కడ నివసిస్తున్న పేదలకు అండగా నిలవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం శాసనసభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ ఈ గృహ సముదాయంలో దాదాపు 600 కుటుంబాలు నివసిస్తున్నాయని, వారంతా నిరుపేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారని తెలిపారు. 2004లో నిర్మించిన ఈ ఇళ్లు ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో నివాసితులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాం లో ఇక్కడ నీటి సరఫరా, విద్యుత్ వంటి కనీస వసతులు కూడా కరువయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఆ సమస్యలను పరిష్కరించామని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే అరవింద బాబు అడిగిన ప్రశ్నకు గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సానుకూలంగా స్పందించారు. బ్యాంక్ ఫైనాన్స్ మరియు లబ్ధిదారుల వాటాతో నిర్మించిన ఇళ్లకు మరమ్మతులు చేసే అంశంపై ప్రస్తుతం ప్రభుత్వ పరంగా నిర్దిష్టమైన విధానం లేదని పేర్కొన్నప్ప టికీ, పేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను ప్రత్యేకంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఈ ఇళ్లకు మరమ్మతులు చేయడం లేదా పునర్నిర్మాణం చేపట్టడంపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తో మరియు లబ్ధిదారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి వెల్లడించారు.

# త్వరలోనే పెసర, మినుము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



**తెనాలి, మేజర్ న్యూస్ :** మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి, ఇంచార్జ్ ఎడిఏ విజయబాబు బుధవారం తెనాలిలోని డీసీఎంఎస్ ను సందర్శించారు. పెసర, మినుము పంటల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి పరిశీలన నిర్వహించారు. ప్రభుత్వం నుండి ఆదేశాలు అందిన వెంటనే తెనాలి పరిధిలో త్వరలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పెసర పంటకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 8767, మినుము పంటకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 7800 గా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. మండల వ్యవసాయ అధికారి కె సుధీర్ బాబు పాల్గొన్నారు.

# అసెంబ్లీలోనూ అవాస్తవాలేనా..?

- కలియుగ దైవాన్ని రోడ్డుకీడ్చిన ఘనత చంద్రబాబుదే
- వైయస్సార్సీపి ప్యానెల్ సభ్యుడు, న్యాయవాది చిట్టా విజయ భాస్కర్ రెడ్డి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** శాసన సభలో లడ్డూ కల్తీ విషయంపై చంద్రబాబు నాయుడు చర్చ చేపడుతూ వాళ్ల అనుచరులైన ముఖ్యులు 10 మంది శాసన సభ్యులతో, ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి శాసన సభలో చేసిన ప్రకటనలో ఎలాంటి వాస్తవాలు లేవని వైయస్సార్సీపి ప్యానల్ సభ్యులు ప్రముఖ న్యాయవాది చిత్త విజయభాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో పాత్రికేయలతో మాట్లాడుతూ... ఉప ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తప్పుచేశారని అనలేదు.అయితే వారి ప్రభుత్వంలో తప్పుజరిగింది తప్పు ఒప్పుకొని క్షమాపణ కోరాలి అని తెలియజేయడంలో ఆంతర్యమేమిటి.? అని ప్రశ్నించారు.ఉపముఖ్యమంత్రి, శాసన సభ్యులు మాట్లాడిన మాటలన్నీ ముఖ్యమంత్రి స్క్రిప్ట్ కాదా? అని ప్రశ్నిస్తున్నాము. తిరుపతి లడ్డూ కల్తీ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కి ఎటువంటి సంబంధం లేదనే విషయం అన్యాపదేశంగా మీరు చేసిన ప్రకటన లోనే స్పష్టంగా తెలుస్తుంది. లడ్డూ కల్తీ విషయంలో మీరు చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడం కోసం జగన్మోహనరెడ్డి ని మతపరంగా టార్గెట్ చేసి అనేక రకాలైన ప్రసంగాలలో, మీ తోక పత్రికలు ఛానళ్ల ద్వారా అభియోగాలు మోపుచున్నారని మీరు అనుకుంటూ దేవదేవుడైన కలియుగ దైవాన్ని రోడ్డుకు ఈడ్చిన ఘనత మీది మీ కూటమి ప్రభుత్వానిది కాదా? కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి అలిపిరి ఘటనలో మిమ్మల్ని కాపాడినందుకు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని తద్వారా దేవదేవుడు వెంకటేశ్వర స్వామిని మాకులదైవం అంటూ చెప్పుకుంటూనే భ్రష్టు పట్టిస్తున్న వ్యక్తులు మీరు కాదా. ? కోట్లాది మంది భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతుంది మీరు కాదా?

## హెరిటేజ్ సంస్థలకు సంబంధించిన దాఖలాలు లేవనడం విడ్డూరంగా ఉంది

మీరు తప్పు చేసి తద్వారా మీకు సంబంధించిన డైరీలు బోలేబాబా, వైష్ణవి, ఆల్ఫా, ప్రిమియర్, ఏ. ఆర్. డైరీ, మేల్లంగా ఇందాపూర్ డైరీలలో హెరిటేజ్ సంస్థలకు వాటాలు లేవా? సదరు సంస్థలలో వాటాలున్నట్లు ఋజువు చేయడానికి సిద్దంగా వున్నాము. వైష్ణవి డైరీ మరియ ఏ.ఆర్. డైరీలలో స్థానిక గుంటూరు జిల్లా శాసన సభ్యుడైన ధూళిపాళ్ల నరేంద్ర కు వాటాలు వున్నట్లు సంబంధిత డైరీలలో సంగం డైరీ ఎంబ్లంలు, బోర్డులు మేము చూపించగలం. అటువంటి నరేంద్ర నిన్న శాసనసభలో ఒక్క గ్రాము కూడా నెయ్యిని హెరిటేజ్ సంస్థలకు సంబంధించిన దాఖలాలు లేవనడం విడ్డూరంగా వున్నది.ఇప్పటికైనా లడ్డూ విషయంలో అసెంబ్లీ సాక్షిగా ఎవరూ మాట్లాడకూడదు అనే వివరణ యిస్తే మంచిదని చిట్టా సూచించారు.

# రోడ్డు పై విరిగిపడిన తాటి చెట్టు

- నరసరావుపేట - యలమంద రహదారిపై నిలిచిన రాకపోకలు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట నుండి యలమంద గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై బుధవారం భారీ తాటి చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. గత కొంతకాలంగా బలహీనంగా ఉన్న ఈ చెట్టు, అకస్మాత్తుగా రోడ్డుపై పడటంతో అటుగా వెళ్తున్న వాహనదారులు తృటిలో ప్రమాదం నుండి తప్పించుకున్నారు. చెట్టు పడే సమయం లో వాహనాలేవీ కింద లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న స్థానికులు మరియు ప్రయాణికులు స్వచ్ఛం దంగా చెట్టును తొలగించే ప్రయత్నం చేస్తున్నా రు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, యంత్రాల సాయంతో చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# పంచాయతీ భవన నిర్మాణ పనులు పరిశీలన



**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలం కుంచవరశీ, దంతలూరు తదితర గ్రామాలలో నూతనంగా మంజూరైన పంచాయతీ భవన నిర్మాణ పనులను కేంద్ర పంచాయతీరాజ్ శాఖ అదనపు కార్యదర్శి సుశీల్ కుమార్, రాష్ట్ర పంచాయతీ శాఖ కమిషనర్ తదితరులు బుధవారం పరిశీలించారు. భవన నిర్మాణ పనులు ఎంత మేరకు పూర్తయినది అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా మంజూరైన పంచాయతీ భవన నిర్మాణాలలో చాలా తక్కువ శాతం పూర్తయినవని, మిగిలిన వాటిని త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. తెనాలి డివిజన్ పరిధిలో కుంచవరం, దంతలూరు గ్రామాలలో నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించడం జరిగిందని, త్వరలో పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు సూచించినట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క భవనాన్ని రూ .32 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్లు అందులో ఏడు లక్షలు ఎన్ ఆర్ జి ఎస్ నిధులు మిగిలినవి ఆర్ జి ఎస్ ఏ నిధులతో పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ భవన నిర్మాణాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. అనంతరం భవన నిర్మాణాల ప్రాంగణాలు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. జిల్లాస్థాయి మండల స్థాయి పంచాయతీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సీఐ సాంబశివరావు



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను బుధవారం త్రీటౌన్ సీఐ సాంబశివరావు తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. పట్నంలోని జె ఎం జె కళాశాల, కృష్ణవేణి కళాశాల, ఎన్ఆర్ఐ కళాశాల లను పరిశీలించి కళాశాల సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా సిఐ సాంబశివరావు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ నుండి జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు పరీక్షా కేంద్రాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఆసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పరీక్ష కేంద్రాలకు వచ్చి వెళ్లే మార్గాలలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసే నిమిత్తం పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కాలేజీ సిబ్బందికి అందుబాటులో ఉండి సమస్యలు తలెత్తకుండా చూస్తున్నట్లు చెప్పారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఆలస్యంగా వస్తే లోపలికి అనుమతించబోమని దానితోపాటు సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు వంటివి పరీక్షా కేంద్రానికి విద్యార్థులు తీసుకురావద్దని ఆయన సూచించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# తిరుమల ఇంజనీరింగ్ విద్యార్థులకు హెక్సావేర్ బిపిఎస్ లో ఉద్యోగాలు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక జొన్నలగడ్డలోని తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రముఖ స్టే సేవల సంస్థ హేగ్జావారే బీపీస్ ఎల్టిడి , చెన్నై ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డైవ్లో మొత్తం 23 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నియామక ప్రక్రియలో నిర్వహించిన వివిధ ఎంపిక దశలను విజయ వంతంగా పూర్తి చేసి విద్యార్థులు ఉద్యోగా లను సాధించారు. బ్రాంచ్ వారీగా ఎంపికైన విద్యార్థు ల వివరాలు సిఎస్ఈ 12, ఈసిఈ 7, ఏఐఎం ఎల్ 3, ఐటీ 1,సపోర్ట్ హెచ్ఆర్వో (హ్యూమన్ రిసోర్స్ ఔటసోరసింగ్ ) విభాగాల్లో పనిచేయను న్నారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.3 లక్షల (3 ఎల్ పి ఏ) వేతనం అందించబ డుతుంది. ఈ నియామక కార్యక్రమాన్ని సంస్థ హెచ్ఆర్ ప్రతినిధి వివేక్ సమన్వయం చేశారు. కాలేజీ యాజమాన్యం ఈ విజయంపై హర్షం వ్యక్తం చేసింది. కాలేజీ చైర్మన్ బొల్లా బ్రహ్మ నాయుడు, సెక్రటరీ ఓ కరెస్పాండెంట్ రావెల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా. వై.వి. నారా యణ మరియు టీపీవో ఎం. సాంబశివరావు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు మరింత విజయవంతంగా ఉండాలని ఆకాంక్షిం చారు. మా మీద నమ్మకం ఉంచి మార్గదర్శనం చేసిన ప్రిన్సిపాల్ కి, టీపీవో కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి భవిష్యత్తులో సంస్థకు మంచి పేరు తీసుకు రావడానికి కృషి చేస్తాము అని వారు తెలిపారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష

**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాస్ పర్యవేక్షణలో, గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్య సిబ్బందితో కలిసి గుంటూరు నగర పరిధిలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులను బుధవారం న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తులు క్రింది విధంగా తీర్పులు వెలువరించారు. మొత్తం పట్టుబడిన వాహనదారులు 10 మంది వున్నారు. వారి లో 3 మందికి ఒక్కొక్కరికి రూ. 7 వేలు చొప్పున జరిమానా, 6 మందికి ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున జరిమానా విధించారు. ఒకరికి 3 రోజులు జైలు శిక్ష విధించబడింది. ప్రజలు తమ భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వాహనాలు నడిపిన వారికే కాకుండా, తోటి వాహనదారులకు కూడా ప్రమాదకరంగా ఉంటుందని, ఇటువంటి ఘటనలపై ఇకముందు కూడా కఠిన చర్యలు తీసుకుంటామని గుంటూరు జిల్లా వెస్ట్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

## సమాజం పట్ల సోదర భావంతో ఉండడమే ఇస్లాం


### – ఇఫ్తార్ ఇందులో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా, తెదేపా పల్నాడు జిల్లా అధ్యక్షులు జాన్ సైదా



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సోదర భావంతో సమాజంలో ప్రతి ఒక్కరిని కలుపుకు పోవడమే ఇస్లాం అని మాజీ మంత్రి వర్యులుశాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.పట్టణంలోని ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు.పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి ఆహ్వానం మేరకు బుధవారం ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జానీ సైదా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ తనకు ఉన్న దానిలో కొంత మొత్తం పేదలకు దానం చేస్తూ అల్లా అనుగ్రహం కోసం చేసే దిక్షలు అందరికి ఆదర్శమని అన్నారు. మానవత్వాన్ని చాటుతూ పేద, గొప్ప తారతమ్యం చూడకుండా ప్రతి ఒక్కరిని సమాన దృష్టితో చూడలన్న మహమ్మద్ ప్రవక్త మార్గాన్ని అనుసరిస్తున్న మైనార్టీ సోదరులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఇఫ్తార్ విందుని స్వయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరికి వడ్డించారు.ఈ కార్యక్రమంలో తెదేపా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, ముస్లిం సంఘాల నేతలు, కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.



## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా రావూరు లక్ష్మీనారాయణ శాస్త్రి



**గుంటూరు మేజర్ న్యూస్:** బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు జిల్లా కార్యాలయం నందు రావూరు లక్ష్మీనారాయణ శాస్త్రిని జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగినది. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ పార్టీలో ఎంతో కష్టపడి పని చేస్తే ఉన్నత పదవులు వస్తాయని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ అభివృద్ధికి మీవంతు పనిచేయాలని కోరారు. లక్ష్మీనారాయణ శాస్త్రి మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఈపదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు తిరుపతిరావుకి జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి నావంతు సిద్ధ స్తుతితో అంకితభావంతో పనిచేస్తానని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు.